విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శుక్రవారం 8 నవంబర్ 2024 పేజీలు :4 వేల : 2.00


# జాతరలా ఇంటింటి సర్వే


## 9 నుంచి సమగ్ర సమాచారం నమోదు



**మన వార్త** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కార్యక్రమం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జాతరలా మొదలైంది.తొలి రోజైన బుధవారం ఉదయం నుంచే ఎన్యూమరేటర్లు క్షేత్రంలోకి దిగి కార్యాచరణ ప్రారంభించారు. 13 రోజుల పాటు సాగనున్న ఈ కార్యక్రమంలో తొలి మూడు రోజులు హౌస్ లిస్టింగ్ చేయనున్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక గైడ్ లైన్స్ మేరకు సర్వే నిర్వహణకు కేటాయించిన సిబ్బంది గ్రామాల్లో, పట్టణంలోని ఆయా వార్డుల్లో హౌస్ లిస్టింగ్ మొదలుపెట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్ అతికించారు. ఈరోజు వారి వద్దకు వస్తారోనన్న సమాచారాన్ని ఆయా కుటుంబాల సభ్యులకు సర్వే సిబ్బంది తెలపడం కనిపించింది. ప్రజల నుంచి కూడా మంచి స్పందన ఉంది.

## ఖమ్మంలో కొత్తగా రిక్రూట్ అయిన హిందీ పండిట్ల తొలగింపు

# అదీ 24 రోజులు డ్యూటీ చేశాక..




**మన వార్త** ఖమ్మం జిల్లాలో కొత్తగా రిక్రూట్ అయిన హిందీ పండిట్ల తొలగింపు వివాదాస్పదంగా మారింది. 24 రోజులు డ్యూటీ చేశాక తొలగించారని హిందీ పండిట్లు ఆవేదన వ్యక్తం చేశారు.స్క్రూటినీలో అధికారుల నిర్లక్ష్యంతో తప్పు జరిగిందని ఖమ్మం డీఈవో తెలిపారు. అర్హులకు అన్యాయం జరగొద్దనే వీళ్లను తొలగించామని చెప్పుకొచ్చారు. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని ఖమ్మం డీఈవో సోమశేఖర శర్మ పేర్కొన్నారు. హిందీ ప్రవీణ, భూషణ్, విశారద సర్టిఫికెట్లు పనికిరావని ఖమ్మం డీఈవో చెప్పారు.ఇదిలా ఉండగా.. అధికారుల తీరుపై హిందీ పండిట్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందీ పండిట్ల సర్టిఫికెట్లు చెల్లవని ఇప్పుడు తొలగించారని, స్క్రూటినీలోనే సర్టిఫికెట్లు చెల్లవని ఎందుకు చెప్పలేదని బాధితులు నిలదీశారు. ఉద్యోగాలు వచ్చిన ప్రాంతాలకు కుటుంబాలను తీసుకెళ్లామని, ఉద్యోగాలు ఇచ్చి తొలగించడం భావ్యం కాదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడు అపాయింట్?మెంట్లు.. ఇప్పుడు టెర్మినేట్ లెటర్లు ఇచ్చారని బాధిత హిందీ పండిట్లు లబోదిబోమంటున్నారు.







## త్వరలోనే కొత్త వరంగల్ చూడబోతున్నాం




**మన వార్త** ఉమ్మడి ఓరుగల్లు జనాలు త్వరలోనే కొత్త వరంగల్ చూడబోతున్నారని ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు తెలిపారు.సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ వరంగల్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఎమ్మెల్యేలు బుధవారం హనుమకొండ కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు, అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ మామునూర్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు 950 ఎకరాలు అవసరం ఉంటే 693 ఎకరాలు కేంద్ర విమానయాన సంస్థ ఆధీనంలో ఉందని, మరో 253 భూసేకరణ జరుగుతోందన్నారు. నగరానికి నష్కల్ నుంచి హసన్‌పర్తి, నష్కల్ నుంచి చింతలపల్లి వరకు రెండు రైల్వే లైన్లు వస్తున్నట్లు చెప్పారు. మేయర్‌మాట్లాడుతూ వరంగల్ మాస్టర్ ప్లాన్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీపై అధికారులు డీపీఆర్ రెడీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# మందుబాబులు బీ అలర్ట్..!

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డారో తప్పదు పాకీజా పని



**మన వార్త** డ్రంక్‌డ్రైవ్‌లో చాలామంది పట్టుబడుతున్నారు. ఇందులో మైనర్లతో పాటు మహిళలు కూడా మేం తక్కువ కాదు అన్నట్టుగా పోటీపడుతున్నారు. అయితే, వీరికి జరిమానా విధించడం, జైళ్లలో పెట్టడం వల్ల పెద్దగా ప్రయోజనం లేకుండా పోయిందని భావించిన న్యాయస్థానం వారికి ఊహించని శిక్ష వేసింది.అందుకే ఈసారి ఏకంగా వారికి సామాజిక బాధ్యతను గుర్తు చేసేలా శిక్షలను వేయాలనుకుంది కోర్టు. జైలు శిక్షలతోను, జరిమానాలతోను మానసిక పరివర్తన తీసుకురావడం కష్టమని భావించిన కోర్టు ఈసారి మందుబాబులకు సామాజిక శిక్ష విధించింది.పీకల దాకా ఫుటుగా మద్యం తాగిన మందుబాబులకు మంచిర్యాల జిల్లా కోర్టు ఓ ఆశ్చర్యకరమైన శిక్ష విధించింది. ప్రస్తుతం అది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మంచిర్యాల మాతా శిశు ఆస్పత్రిని క్లీన్ చేయాలంటూ కోర్టు ఆదేశించింది. మంచిర్యాల జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 27 మంది మందు బాబులకు వారం రోజులపాటు మాతా శిశు ఆసుపత్రిని శుభ్రం చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి ఉపనిషద్విని. కోర్టు ఆదేశాల మేరకు వారం రోజుల పాటు ఆస్పత్రిని శుభ్రం చేసేందుకు మందుబాబులను తరలించారు ట్రాఫిక్ పోలీసులు.కమ్యూనిటీ సర్వీస్ శిక్షలో భాగంగా మాతశిశు ఆస్పత్రిని దగ్గరుండి మందు బాబులతో శుభ్రం చేయిస్తున్నారు ట్రాపిక్ పోలీసులు. ఆసుపత్రి ఆవరణంలో వారం రోజులపాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్ష అమలు చేయనున్నారు. కోర్టు వేసిన శిక్షకు అప్పీలు చేసుకునే అవకాశం కూడా లేదు. దాంతో మందుబాబులు తమకు పడిన శిక్షను అమలు చేశారు. కోర్టు వేసిన శిక్షతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మందుబాబుల పుణ్యమా అని ఆస్పత్రి శుభ్రంగా మారుతుందని అంటున్నారు. శిక్షలన్నీ ఇలా ఉంటే సమాజానికి కూడా మేలు జరుగుతుందంటున్నారు ఆస్పత్రిలో ఉన్న రోగులు. కోర్టు తీర్పుతో రోగుల బంధువులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# భద్రత తొలగింపుపై పిటిషన్




**మన వార్త** తన భద్రత తొలగింపు అన్యాయమంటూ స్టేట్ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చింతా విజయ్ ప్రతాప్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. విధి నిర్వహణలో భాగంగా రాష్ట్రంలో పర్యటిస్తామని, బలవంతులైన వ్యక్తుల వ్యవహారాలను పర్యవేక్షిస్తామని, కాబట్టి తన భద్రతను తిరిగి ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.ఫుడ్ కమిషన్ ఛైర్మన్‌కు 2ప్లస్2 భద్రతతోపాటు ఎస్కార్ట్ ఉండాలని, 2017లో మెమోకు విరుద్ధంగా ప్రభుత్వ చర్య ఉందన్నారు.



మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మిల్లుల వద్ద కోత విధించాలని ప్రయత్నిస్తే

# మిల్లర్లపై కఠినచర్యలు



**మన వార్త** బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చేసిన రైస్ మిల్లర్లకే ప్రభుత్వం ధాన్యం కేటాయిస్తుందని ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు.ధాన్యం మిల్లింగ్‌పై సివిల్ సప్లయ్ అధికారులు, కొనుగోలు ఏజెన్సీల అధికారులు, మిల్లర్లతో కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వడ్లను తప్ప, తాలు, తేమ లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించాలన్నారు. ఎటువంటి బకాయిల చరిత్ర లేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. మిల్లుల వద్ద కోత విధించాలని ప్రయత్నిస్తే మిల్లర్లపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. రైస్ మిల్లర్ల సంఘం బాధ్యులు పలు సమస్యలను ప్రస్తావించగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, సివిల్ సప్లయ్ డీఎం రజనీకాంత్, డీఎస్‌వో నర్సింగరావు, డీసీవో రామానుజాచారి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాదంలో మరణించిన వ్యక్తికి 5 లక్షల పరిహారం..



**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేత...**

**వేములవాడ, నవంబర్ 07 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ పట్టణానికి చెందిన ఆడెపు గంగాధర్ 2023 జనవరిలో ఎల్ టి వైర్ తగిలి విద్యుత్ ప్రమాదానికి గురై మరణించడం జరిగింది. మరణించిన ఆడెపు గంగాధరకు సెస్ విద్యుత్ సహకార సంస్థ నుండి 5 లక్షల రూపాయల పరిహారపు చెక్కు మంజూరు కాగా, అట్టి చెక్కును ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా గంగాధర్ భార్య ఆడెపు మాధవికి గురువారం ,క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజం, సెస్ ఏఈ సిద్ధార్థ పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు మరమ్మతులు చేపట్టండి



**-బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్..**

**వేములవాడ, నవంబర్ 07 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలో పెట్రోల్ బంకు సమీపాన ఉన్న బోయిన్పల్లి నుంచి కొదురుపాక వెళ్లే ప్రధాని రహదారి ఏదైతే ఉందో ప్రతిరోజు వందలాది వాహనాలు ఈ రహదారి వెంబడే ప్రయాణిస్తుంటాయి. ఈ రోడ్డు డ్యామేజ్ వల్ల సాయంత్రం వేళలో ఎవరైనా కొత్తవారు ఈ రోడ్డు వెంబడి వెళ్లాలంటే సాయంత్రం వేళలో దగ్గరికి వచ్చేదాకా డ్యామేజీ ఏర్పడకపోవడం వల్ల తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ మధ్యకాలంలో ఇక్కడ యాక్సిడెంట్ జరిగి ఒక మహిళా చనిపోవడం జరిగింది. ఇప్పటివరకు కూడా ఈ రోడ్ల భవనాల శాఖ అధికారులు ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణం చేయవలసిన పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా రోడ్ల భవనాల శాఖ అధికారులు ఈ రోడ్డు మీద దృష్టికరించి మరమ్మత్తులు చేపట్టాలని మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ప్రజల పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజల శ్రీధర్, పార్టీ నాయకులు రమంచా అశోక్, ఎలిగేటి రాజశేఖర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**హన్వాడ . నవంబర్ 07. మన వార్త ప్రతినిధి :**

హన్వాడ మండలం, లింగన్న పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తిరుమలయ్య అనారోగ్యం తో మూడు క్రితం మరణించారు ఆ విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మృతుని ఇంటికి వెళ్ళి తిరుమలయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే మృతుని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. . ఎమ్మెల్యే తో పాటు మహబూబ్ నగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత , వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.మహేందర్ తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఇల్లు కట్టుకోవడానికి సహాయం చేస్తున్న ఉప్పల వెంకటేష్




**నవంబర్ 7 మన వార్తా ప్రతినిధి**

రంగారెడ్డిజిల్లాతలకొండపల్లిమండల కేంద్రంలో కనుక అంజమ్మ భర్తపేరు లింగయ్యఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారాఇండ్ల నిర్మాణంలో భాగంగా స్లాబ్ నిర్మాణం కు సీకులు సిమెంట్ ఇప్పించడం జరిగింది.ఈ రోజు నిరుపేద కుటుంబాలకుఇంటి నిర్మాణం కోసం మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా సీకులు స్సిమెంట్, ఇప్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలుతెలిపారు.ఈకార్యక్రమంలోమాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,మాజీ జెడ్పిటిసి నరసింహ మండల సింగల్ విండో డైరెక్టర్ శేఖర్ సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య సజ్జు భాష మాజీ వార్డ్ నెంబర్ నూకం కోటేశ్వర్,విటల్ వెంకటేష్ నరసింహ రవికుమార్, నరసింహ,రాజుతదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నివాసానికి ఎన్యుమరేటర్లు స్టిక్కర్ అతికించారు



**కుత్బుల్లాపూర్,నవంబర్,07,(మన వార్త)**

రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ఎన్యూమరేటర్లు గోడకు స్టిక్కర్ ను అతికించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేయాలని ఉద్దేశంతో నవంబర్ తేదీలోపు కులగణనను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందన్నారు. ఈ సర్వే చేయడానికి ఇంటికి వచ్చిన అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉండి ప్రతి కుటుంబం వద్ద సర్వే వివరాలను వివరించే విధంగా అధికారులకు సహకరించాలన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ కాలనీలలో సమస్యలపై వినతి



పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు



**-కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 7 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంచుంచుపల్లి మండలం పెనగడప గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పిఎసిఎస్ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ ష షా సిపిఐ నాయకులు లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ కొత్తగూడెం మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్ టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు కొత్వాల శ్రీనివాసరావు మరియు కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## బాలికల సమగ్ర అభివృద్ధి కై గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటుజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ -07 ( మన వార్త ప్రతినిధి నాగరాజు దుబాల)**

సిరిసిల్ల బాలికల సమగ్ర అభివృద్ధికి దొహదపడేలా గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు పై సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ 2024-25 సంవత్సరంలో సిరిసిల్ల జిల్లాలోని 100 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, వీటి ద్వారా పాఠశాలలో బాలికలకు ఉన్న సమస్యల పరిష్కారం, గ్రీవెన్స్ పరిష్కార వ్యవస్థ ఏర్పాటు, జెండర్ ఇష్యూస్ వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన, బాలికలకు తమకు గల హక్కులపై అవగాహన కల్పన వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.ప్రతి పాఠశాలలో హెడ్ మాస్టర్ చైర్ పర్సన్ గా, గర్ల్ చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్ కన్వీనర్ గా, ప్రతి తరగతి నుంచి యాక్టివ్ గా ఉండే 2 గర్ల్స్ , మహిళా పోలీస్ కానిస్టేబుల్/ షీ టీం సభ్యులతో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, హై స్కూల్స్ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఇటువంటి క్లబ్స్ ఏర్పాటు జరగాలని కలెక్టర్ తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలు మహిళల కోసం చేపట్టిన భేటీ బచావో బేటి పడావో వంటి కార్యక్రమాలు, అనేమియా నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, మహిళల శారీరక ఎదుగుదల కోసం తీసుకోవాల్సిన పౌష్టికాహారం వంటి వివిధ అంశాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. మహిళల వేధింపుల నివారణకు ఉన్న చట్టాలు, పోక్సో చట్టాలు, నిర్భయ యాక్ట్ ల పై ప్రచారం చేయాలని అన్నారు. పాఠశాలల్లోని బాలికలకు ఐఐటి, నీట్, న్యాయ శాస్త్రం, వంటి పోటీ పలు ఉన్నత స్థాయి పరీక్షలు, వారికి అందుబాటులో ఉన్న వివిధ రంగాలలోని కెరియర్ ఆప్షన్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రకాల స్కాలర్షిప్స్, ప్రతిభ పురస్కారాలు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ/ సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్, డి.డబ్ల్యు.ఓ లక్ష్మీరాజం డి.ఎం.హెచ్.ఓ.వసంతరావు, పోలీస్ ,విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఈఎస్ఐ అమలు చేయాలిఏఐటీయుసి రీజియన్ కార్యదర్శి



**-యర్రగాని కృష్ణయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 7 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఈఎస్ఐ అమలకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్ లు డిమాండ్ చేశారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని హెడ్ ఆఫీస్, మెయిన్ హాస్పిటల్ మరియు బంగ్లోస్ వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ గతంలో కాంట్రాక్టు కార్మికుల కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్య సౌకర్యం కల్పించడానికి ఈఎస్ఐ ను అమలు చేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని దానికి సంబంధించిన చర్యలు చేపట్టినప్పటికీ చాలా జాప్యం జరుగుతుందని విమర్శించారు.తక్షణమే ఈఎస్ఐ కి సంబందించిన వాటాను తక్షణమే యాజమాన్యం చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులను సభ్యులను చేయాలని డిమాండ్ చేశారు.గోదావరిఖనిలో, కొత్తగూడెంలో ఈఎస్ఐ హాస్పిటల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు.అనేక దఫాలుగా ఈఎస్ఐ కు సంబంధించిన అధికారులు మరియు సింగరేణి అధికారులు కాంట్రాక్ట్ కార్మికుల వద్ద నుండి అభిప్రాయ సేకరణ చేసి చాలా రోజులు అవుతుందని తక్షణమే ఈఎస్ఐ అమలకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈఎస్ఐ ద్వారా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్య సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం ఇతర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం చంద్రశేఖర్, శంకర్, కళావతి, పద్మ ,లక్ష్మి, రంజిత్, చుక్కయ్య, రాజు, ఆదిలక్ష్మి, సుజాత, మణెమ్మ,విజయ్,వెంకన్న, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కృపా కటాక్షాలు మనందరిపై ఉండాలి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. నవంబర్ 07. మన వార్త ప్రతినిధి:**

అయ్యప్ప స్వామి వారి కృపా కటాక్షాలు మనందరిపై ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తా వద్ద అయ్యప్ప స్వాములకు ప్రతి రోజూ అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అంతకు ముందు అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక మంచి సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని, నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, రఘుపతి శర్మ గురుస్వామి, అధ్యక్షుడు సీమ నరేందర్ , రమేష్, సతీష్, రఘు రాములు గౌడ్, శంకర్, భాను , తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి రామరాజు చిత్రించిన ముఖ్యమంత్రి చిత్రం అద్భుతం



**-రామకోటి రామరాజును సన్మానించిన...**

**-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్..**

**గజ్వేల్ నవంబర్ 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారు రేవంత్ చిత్రాన్ని అవాలతో అత్య అద్భుతంగా చిత్రించి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ గారికి ఆ చిత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ మన తెలంగాణ ముఖ్య మంత్రి చిత్రం చిత్రించి ఆయన కళ ఎంత గొప్పదో తెలియ జేశారు. ఇలాంటి కళాకారులు మన గ్రామంలో ఉండడం మన అదృష్టం అన్నారు. సామాజికంగా, ధార్మికంగా ముందుండి ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించిన రామకోటి రామరాజు గారిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. మరెన్నో కళలలు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నక్క రాములు, సాధక్ పాషా, స్వామి, కొడకండ్ల బాలు, అహ్మదిపుర్ బాలు, డప్పు గణేష్, సురేష్.

## జన్మదిన శుభాకాంక్షలు...



**కుత్బుల్లాపూర్,నవంబర్,07,(మన వార్త)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరిదేవేందర్ నగర్ వాస్తవ్యులు రావుల శేషగిరి యువసేన సభ్యులు నవీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి డివిజన్ అధ్యక్షులు సాయినేత తదితర బిజెపి నాయకులు

# ముమ్మరంగా వరి ధాన్యం కొనుగోల్లు



**శంకరపట్నం,నవంబర్ 07(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోల్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలంలోని మెట్ పల్లి, గద్దపాక,తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో రెండు రోజులుగా ధాన్యం కొనుగోల్లు నిర్వహిస్తున్నారు.వరి ధాన్యం క్వింటాల్ కు ఏ గ్రేడ్ రకానికి రూ,2320, బి గ్రేడ్ రకానికి రూ,2300 మద్దతు ధర లభిస్తుంది.రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమకానుంది.ఈ ఖరీఫ్ సీజన్ లో సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందనీ ముందే ప్రకటించారు.కావున రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని, కష్టపడి పండించిన పంటను దళాలరులను నమ్మి, అమ్మి మోసపోవద్దని రైతులకు అధికారులు సూచిస్తున్నారు.

## ఆరోగ్య మహిళా క్యాంపును మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



**-మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్..**

**శంకరపట్నం,నవంబర్ 07(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**

ప్రతి గురువారం కేశవపట్నంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఆరోగ్య మహిళా క్యాంపును మండలంలోని అన్ని గ్రామాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా క్యాంపును నిర్వహించినట్లు తెలిపారు.ఈ క్యాంప్ లో 51 మంది మహిళలకు వైద్య పరీక్ష నిర్వహించగా 43 మంది మహిళల రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. 13 సంవత్సరాల పైబడిన మహిళలందరూ ఈ అవకాశాలు సద్వినియోగం తీసుకోవాలని కోరారు. క్యాన్సర్,థైరాయిడ్,బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోచిత్ర,మహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శి ని సన్మానించిన ఎమ్మెల్యే



**ఇల్లంతకుంట నవంబర్: 07(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఆనంతారం గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలకు మరియు ప్రథమ చికిత్స పైన అవగాహన



**ఇల్లంతకుంట నవంబర్: 07(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్ సూచన మేరకు ఇల్లంతకుంట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కదిరే శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఫంక్షన్ హాలులో ట్రైనింగ్ అవగాహన కలిగించడం జరిగింది.ఇట్టి అవగాహన కార్యక్రమంలో  ఇల్లంతకుంటకు చెందిన ఆటో డ్రైవర్లు మరియు పెట్రోల్ బంక్ మరియు హెూటల్స్ లోని వ్యక్తులు మరియు వివిధ గ్రామాల యువకులు ప్రజలు పాల్గొని ప్రాణాపాయస్థితిలో ఉన్న యాక్సిడెంట్ అయినప్పుడు అకస్మాత్తుగా గుండె ఆగిపోయినప్పుడు లేదా ఆత్మహత్యలకు ప్రయత్నించినప్పుడు ప్రమాదాలకు గురి అయినప్పుడు ఆ క్షణాన కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటిపైన ఇల్లంతకుంట డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో డెమో నిర్వహణతో పాటుగా అవగాహన కల్పించి అందర్నీ చైతన్యపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కదిరే శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారము ఈ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది.

## అవసరాలకు అనుగుణంగా ఇసుకకు అనుమతులు ఇవ్వాలి



**ఇల్లంతకుంట నవంబర్: 07(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఇసుక కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని బీజేపీ సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ఈ కార్తీక మాసంలో కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారికి ఇసుక ఒక సవాల్ గా మారిందని, ఒక్క ట్రిప్పు ఇసుక కావాలన్న నెలల కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అలాగే అత్యవరంగా ఇసుక కావాల్సి వస్తే మాత్రం ఒక ట్రాక్టర్ ట్రిప్పు 4 వేల నుండి 5 వేల రూపాయల వరకు వసూలు చేసి ఇసుకను తరలిస్తున్నారని, ఇకనైనా స్థానిక అవసరాలకు అనుగుణంగా ఇసుకకు అనుమతులు ఇచ్చి సమస్యను పరిష్కరించాలని స్థానిక అధికారులను కోరారు.

## జమ్మికుంట పట్టణ దీపావళి క్రాకెర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..



**- అధ్యక్షులుగా బోల్ల కార్తీక్ ఎన్నిక.**

**జమ్మికుంట, నవంబర్07( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణ దీపావళి క్రాకెర్స్ నూతన అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అసోసియేషన్ అధ్యక్షులుగా బోల్ల కార్తీక్, ఉ పాధ్యక్షులు కొమురవెల్లి శివన్న ,సెక్రటరీగా చొక్కారపు అఖిలేష్, జనరల్ సెక్రటరీగా దొడ్డె రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు బోల్ల కార్తిక్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.దీపావళి క్రాకెర్స్ అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో పట్టణంలోని దీపావళి విక్రయదారులు అందరు పాల్గొని కార్యక్రమము విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోదీపావళి క్రాకెర్స్ అసోసియేషన్, దీపావళి విక్రయదారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ కు బానిస కావొద్దు..



**నవంబర్ 7 మన వార్త ప్రతినిధి**

**-స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సు..**

జిల్లా యువజన క్రీడా సర్వీస్ శాఖ ( మై భారత్ ) సహకారంతో స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని పాలెం వ్యవసాయ కళాశాల ఆడిటోరియం లో యువత డ్రగ్స్ వాడకం వలన కలిగే అనార్థాలు  జాగ్రత్తలు పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి జిల్లా  డి.ఎస్.పీ శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.డి.ఎస్.పీ  మాట్లాడుతూ యువత సరదాలు కొసం వెల్లి డ్రగ్స్ అలవాటు చేసుకుంటే భవిష్యత్తు నాశనం అవుతుంది అని డ్రగ్స్ వాడటం చట్టరీత్యా నేరం అని డ్రగ్స్, మద్యపానం అలవాటు వలన అనారోగ్యలు, కుటుంబాలు ఇబ్బందులో పడుతాయి అని తెలిపారు. డ్రగ్స్ వాడే యువతకు పోలీస్ శాఖ వలన కౌన్సిలింగ్ ఇస్తామునికోరారు.మహనీయులు జీవిత చరిత్రలు చదవడం వలన యువత మంచి మార్గంలో లో నడిచే అవకాశం ఉ ంటుంది అని కోరారు.అలాగే వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ పుష్పావతి మాట్లాడుతూ సేవా బృందం ఆధ్వర్యంలో యువతకు ఇలాంటి కార్యక్రమలు నిర్వహించడం వలన యువత చెడు దారిన పడకుండా ఉపయోగపడుతుంది అని అలాగే చదువుకునే యువత డ్రగ్స్, మద్యం వాడకం వలన మంచి భవిష్యత్తులు నాశనం చేసుకుంటున్నారు అని ఆలోచన విధానాన్ని మార్చుకొని కష్టపడి చదువుకోవాలి అని సూచించారు.అలాగే జిల్లా పోలీస్ శాఖ %ఆ% ఎక్సైజ్ శాఖ అధికారులు మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం వలన వొచ్చే కేసులు, సెక్షన్స్ పై అవగాహన కల్పించారు.అనంతరం డ్రగ్స్ నిర్మూలన పై పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సత్యనారాయణ,జిల్లా యువజన %ఆ%క్రీడా శాఖ అధికారి కోటా నాయక్,నాగర్ కర్నూల్ జిల్లా సి.ఐ కనకయ్య, బిజినెపల్లి ఎస్.ఐ శ్రీనివాసులు, జిల్లా ఎక్సైజ్ శాఖ ఎస్.ఐ చిన్న రాములు,సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు



**-జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన ఆలయ ఈఈ రాజేష్...**

**వేములవాడ, నవంబర్ 07 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది: 02-11-2024 శనివారం నుండి తేది: 01-12-2024 ఆదివారం వరకు సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా ఈరోజు రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలో ఈఈ రాజేష్,డీఈ మహిపాల్ రెడ్డి ఏ ఈ రాంకిషన్ రావులతోపాటుగా ప్రోటోకాల్ ఇంచార్జ్ లక్ష్మీ నరసింహ మరియు శానిటేషన్ ఇంచార్జ్ శంకర్ లు జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు,ఈ నేపథ్యంలో గోదావరిఖని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల గంగా కళా నాటిక మండలి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.సామూహిక కార్తీక దీపోత్సవం,రాజన్న ఆలయంలోసామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంనుసుహాసినీలచే సాఎం 6:00 గంఎం ల నుండి రాత్రి ఎం 8:00 గంఎంల వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచారి అప్పాల భీమాశంకర్,దుమాల నాగరాజు,ఘనపాటి జి.శ్రీధర్ శర్మ  పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్..



**- ముఖ్యమంత్రి కృషి, పట్టుదలతో తెలంగాణ...**
**- అన్నిరంగాల్లో అభివృద్ధి...**
**- సీఎం రేవంత్ రెడ్డికి  పుట్టినరోజు శుభాకాంక్షలు...**
**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు...**

**కరీంనగర్,నవంబర్ 07( మన వార్త ప్రతినిధి):**

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొని ముందుకు సాగుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా క్రీడారంగం మరింత మెరుగుపరిచేందుకు స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కమ్ముకున్న చీకట్లను పారద్రోలి రాష్ట్రంలో వెలుగులు నింపుతున్న మహనీయుడు రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో గత 10 ఏళ్లలో కేవలం 12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసిందని విమర్శించారు. అన్నివర్గాల ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఎనిమిది నెలల కాలంలోనే 22 లక్షల 22,000 మందికి రుణమాఫీ చేశారని తెలిపారు. దీంతో వ్యవసాయాన్ని రైతులు పండుగలా చేసు కుంటున్నారని చెప్పారు. రైతులు రాజులుగా బతుకుతున్నారని, ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషివల్ల సాధ్యమైందని పేర్కొన్నారు. కేవలం 25 రోజుల్లోనే 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగలేదని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ల ప్రజాసేవలోనే నిమగ్నం కావాలని, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథాన ముందుకు తీసుకెళ్లాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వెలిచాల రాజేందర్ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## దళిత బంధు రెండో విడత నిధుల జాప్యంపై టిఆర్ఎస్, కాంగ్రెస్ దోబూచులాట




**-చిలువేరు.శ్రీకాంత్ మహారాజ్..**

**జమ్మికుంట, నవంబర్ 07( మన వార్త ప్రతినిధి):**

దళిత బంధు రెండో విడత నిధుల జాప్యంపై టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వైఖరి పై ధర్మ సమాజ్ పార్టీ తీవ్ర హెచ్చరిక చేసింది.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హుజరాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన దళిత బంధు కార్యక్రమం హుజురాబాద్ నియోజకవర్గం లో దళితులకు రెండో విడత నిధులు ఇవ్వకుండా మధ్యలోనే అసంపూర్తిగా ఉ ంచడంపై  ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి చిలువేరు.శ్రీకాంత్ మహారాజ్ బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలపై నిప్పులు చెరిగారు.జమ్మికుంట లో  ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో బి ఆర్ ఎస్ పార్టీ  తన స్వార్థ రాజకీయాల కోసం దళిత బంధు రెండో విడత నిధులను ఆపింది పాడి కౌశిక్ రెడ్డి  అని  విమర్శించారు.మళ్ళీ తనే హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న దళిత కుటుంబాలకు అండగా ఉంటానని, దళితుల కోసం తలనైన నరుకుకుంటా అని మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిజంగా నీకు  దళితులపై చిత్తశుద్ధి ఉంటే మీరు రాజీనామా చేసి 50 వేల దళిత ఓట్లు ఉన్నటువంటి ఈ నియోజకవర్గంలో మీ పార్టీ నుండి దళితున్ని ఎమ్మెల్యే చేసే దమ్ముందా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ మీ పార్టీ అధికారంలో ఉంది కదా మరి మీరు క్లోజ్ చేసినా అకౌంట్లోను ఓపెన్ చేసి నేరుగా మీరే చెక్కు రూపంలో ప్రతి ఒక్కరికీ ఇవ్వచ్చు కదా కానీ మీరు ఆ పని ఎందుకు చేయడం లేదు అంటే మీరు కూడా దళితుల పట్ల వివక్షత నే చూపిస్తున్నారనీ అన్నారు.దళిత బంధు రెండో విడత నిధులు వారంలోగా మంజూరు చేయని యెడల “ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హుజరాబాద్ నియోజకవర్గం లో రిలే నిరాహార దీక్షల తో పాటు ఆమరణ నిరహార దీక్ష చేయడానికైనా సిద్ధమేనని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాకేష్,సదానందం మండల నాయకులు రవితేజ,సందీప్, ప్రేమ్ సాగర్,అభిలాష్,శివాజీ,ప్రశాంత్,రక్షిత్,కుమార్,రాకేష్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక..



**జమ్మికుంట, నవంబర్ 07( మన వార్త ప్రతినిధి):** ఈ నెల 5 నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ సెలక్షన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి జడ్పీహెచ్ఎస్ కోరపల్లి ఉన్నత పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు వైష్ణవి,లౌక్యశ్రీ లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిడి జి.శ్రీను తెలిపారు . వీరు 8 నుండి 10వ తేదీ వరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిరుదొడ్డి సమ్మయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బండారి రజిత, పుర ప్రముఖులు పోల్సాని సంపత్ రావు,పి ఎం కె సంస్థ ప్రభాకర్ రావు, వి వి ఎస్ నారాయణ, వెంకటేశ్వర్ల రెడ్డి, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అభినందించారు.

# గుండ్ల చెరువు అభివృద్ధిని మరిచిన నాయకులు



**జమ్మికుంట, నవంబర్ 07( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట,జగ్గయ్యపల్లె శివారులోని గుండ్ల చెరువు గత ఆరు నెలలుగా మత్తడికి గండి పడి రైతులకు మరియు ఆబాది జమ్మికుంట,జగ్గయ్య పల్లె గ్రామప్రజలకు రాకపోకలు ఇబ్బంది అవుతున్నప్పటికీ పట్టించుకోని కాంగ్రెస్– టీఆర్ఎస్ పార్టీలు వారి ఆధ్వర్యంలో చెరువు దగ్గర గొడవ పడడం చాలా విడ్డూరం అని బీ జె పి నాయకులు ఆరోపించారు. రైతుల పంట ఇంటికి వచ్చే సమయంలో కూడా మత్తడి గండిని పూడ్చి (మరమ్మతులు) చేయకపోవడం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని ధ్వజమెత్తారు.రైతులు పండించిన పంటను వల్బాపూర్ మరియు జగ్గయ్యపల్లె గ్రామాల మీదుగా జమ్మికుంట మార్కెట్ వెళు న్నారు. చుట్టూ తిరిగి వెళ్ళడం వల్ల ట్రాక్టర్ కిరాయిలు ఎక్కువ అవుతుందని రైతులు మున్సిపల్ చైర్మన్ కానీ, కాంగ్రెస్ నాయకులకు కానీ మొరపెట్టుకున్నప్పుడు కూడా చిన్న గండిని పూడ్చలేని స్థితిలో ఉన్నారని బిజెపి నాయకులు బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడిమల్లేష్, ఓబీసీ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ప్రభుత్వంపై మండిపడ్డారు.రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చెరువు గండి కి మరమత్తులు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కైలాసకోటి గణేష్, బూరుగుపల్లి రాము,కొమ్ము అశోక్, ఠాగూర్ రాజేష్, ఇటికాల స్వరూప, పోడేటి అనిల్,ఎర్ర వెంకటేష్, తూడి రవిచందర్ రెడ్డి, ఎనుమల రామస్వామి, దార కృష్ణ, ముధం మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల విలేకరులకు ఇంటి స్థలాల విజ్ఞప్తి




**ఎల్కతుర్తి నవంబర్ 7( మన వార్తప్రతినిధి): హనుమకొండ జిల్లా** ఎల్కతుర్తి మండల విలేకరులకు నివాస ఇంటి స్థలాల పట్టా మంజూరు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు కొరకు. హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి కి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్ , హుస్నాబాద్ జన సముద్రం పత్రిక అసెంబ్లీ కాన్స్టెన్సీ ఇంచార్జ్ ఎర్రోళ్ల సతీష్, కుమార్ ,మండల యువజన నాయకులు అంబాల రాజకుమార్ వినతిపత్రం ఇచ్చినారు.సమాజంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ముందు భాగంలో ఉండేవారు పత్రికా రిపోర్టర్లు సొసైటీలో అవినీతి అక్రమాలను లంచాల అధికారులను భూ కబ్జా ద్వారా పత్రికలలో నిజ నిజాలను నిర్భయంగా ప్రజలకు చేరవేసే పత్రికా రిపోర్టర్లు కరోనాకాలంలో చాలామంది మరణించినారు. వారి గురించి కేంద్ర ప్రభుత్వం బిజెపి మోడీ, తెలంగాణ గత కేసీఆర్ ప్రభుత్వం పట్టించు కోలేదు.హుస్నాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రవాణ శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ రిపోర్టర్లకు ఇంటి స్థలాలను కేటాయించే విధంగా ఇందిరమ్మ ఇండ్లను కూడా పత్రిక విలేకరులకు ,మీడియా రిపోర్టర్లకు ఇంటి స్థలాలు కేటాయించే విధంగా నావంతు కృషి చేస్తామని పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. మరియు అధికారులకు ఆదేశించారు అని ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు స్వరూప వెంకటేష్ తెలిపారు.

# కరీంనగర్ ఉజ్వల పార్కుకు వెలిచాల పార్కుగా పేరు పెట్టాలి



**–జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించాలి..**

**కరీంనగర్ నవంబర్ 07 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

కరీంనగర్ ఉజ్వల పార్కుకు దివంగత నేత, తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సరిల్లా రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గండి రాజేశ్వరరావు పలువురు నాయకులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కరీంనగర్ నగర పరిధిలో జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు.జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారని పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్‌లోని ఏ ప్రదేశంలోనైనా విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా జగపతిరావు పనిచేసిన కాలంలో దిగువ మానేర్ డ్యామ్ పక్కన ఒక ఉజ్వల పార్కును ఏర్పాటు చేయించారని చెప్పారు. ఇది కరీంనగర్ కే ప్రస్తుతం తలమానికంగా నిలుస్తున్నదని తెలిపారు. ప్రజలకు పర్యటకంగా ఎంతో ఉపయోగపడుతుందని, ఉజ్వల పార్కుకు పేరు పెట్టాలని వినతి పత్రంలో కోరారు.జగపతిరావు 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, 1978 నుంచి 1984 వరకు ఎమ్మెల్సీగా,. 1989 నుండి 1994 వరకు కరీంనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పనిచేశారని తెలిపారు. జగపతిరావు కాంగ్రెస్ పార్టీ చాలా సీనియర్ నేత, డైనమిక్ లీడర్ అని పేర్కొన్నారు. ఆయన అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించి కరీంనగర్ ప్రజలు ఆయనను ప్రజాబంధు అని పిలుస్తారనీ తెలిపారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో జగపతిరావు కరీంనగర్‌లో అడవుల శాతంతక్కువగా ఉన్నందున అతను చాలాసార్లు లోతైన ఆలోచన చేసి కరీంనగర్ ఉజ్వల పార్కు ఏర్పాటుకు శాయశక్తుల కృషి చేశారని తెలిపారు. జగపతిరావుకు మొక్కలు అన్న చెట్లన్న ఎంతో ప్రాణమని, ఆయన ఇంట్లో మొక్కలతో ఒక పెద్ద నందన వనమే ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రజల్లో మంచి పేరును జగపతిరావు పేరును కరీంనగర్ ఉజ్వల పార్కు పెట్టాలని మంత్రిని కాంగ్రెస్ నాయకులు కోరారు.

# వర్గ పోరాటాలతో అస్తిత్వ పోరాటాలు ఆత్మగౌరవ పోరాటాలు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది



**–నేదునూరి జ్యోతి**

**–భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..**

**హసన్ పర్తి నవంబర్ 7(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** దేశంలో పెట్టుబడిదారీ భూస్వామ్య అవశేషాలతో ఫాసిస్టు పాలన అన్ని వర్గాల ప్రజలపై రాజ్యాంగ సంస్థలపై తీవ్రమైన పైశాచిక దాడులను దోపిడీ అణచివేతలను కొనసాగిస్తున్న నేపథ్యం లో వర్గ పోరాటాలతో అస్తిత్వ పోరాటాలు ఆత్మగౌరవ పోరాటాలు సామాజిక న్యాయ పోరాటాలు ఐక్య పోరాటాలు కొనసాగించవలసిన ఆవశ్యకత ఆసన్నమైందని నేదునూరి జ్యోతి తెలిపారు గురువారం రోజున జగిత్యాల జిల్లా కోరుట్ల పార్టీ కార్యాలయం ఎన్నం రాధా అధ్యక్షతలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా స్థాయి సమావేశంలో హజరై మాట్లాడుతూ దళితులుగా వెనుకబడిన తరగతులుగా మహిళలుగా భిన్న సెక్షన్లుగా పోరాటాలు కొనసాగిస్తున్న సామాజిక శక్తులు వర్గ పోరాట శక్తితో మమేకమై పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనకు ఐక్యత పోరాటాలు అవసరమన్నారు దోపిడీ పాలకవర్గాల రాజ్యాధికారాన్ని కూలదోసి సమ సమాజాన్ని నిర్మించుకోవడం ద్వారానే మహిళా సమస్యలతో పాటు సకల సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని పేర్కొన్నారు శ్వేత సౌదంలో కమలా హరీష్ ఓడిపోవడానికి పురుష అహంకార ఆధిపత్య ధోరణి కారణము ఒకటి అని పేర్కొన్నారు భూమి సంపద దేశములోని ఆధిపత్య శక్తుల ఆధీనంలో చేరిపోయి సామ్రాజ్యవాదంతో జతకట్టి ప్రజా పోరాటాలని అనిచి వేయ చూస్తున్న పాలకులు అంతమయ్యే రోజు ఎంతో దూరం లేదన్నారు గ్రామస్థాయి నుంచి మహిళా సంఘాన్ని నిర్మించి మహిళా హక్కుల పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల శాంత, ఎస్ గంగామణి, సాంబార్ సంతోష, ఎస్ శిరీష, ఆర్ లక్ష్మి, ఎస్ స్వప్న,గా. మాధవి మానస, దేవిక బి శ్యామల బి కళావతి తదితరులు పాల్గొన్నారు.

# అక్షరానికి సంకెళ్లు నిలవగలవా?



**–పి. విజయబాబు**

**–సీనియర్ సంపాదకుడు,**

**–రాజ్యాంగ న్యాయశాస్త్ర పట్టభద్రుడు**

నిజాలు చెప్పినందుకు కలాలకు సంకెళ్లు వేస్తామంటే, ఆ కలాలు వెన్నుచూపుతాయా?మాత్రం కొట్టివేయబడతాయి.గడిచిన మే నెలలో 'న్యూస్ క్లిక్' ఎడిటర్ ప్రబీర్ అరెస్టుని సుప్రీంకోర్టు ఖండిస్తూఅతనిపై మోపిన ఆరోపణలు నిరాధారమైనవని, వాటికి హేతుబద్ధతలేదని వ్యాఖ్యానించింది. సరైన ఆధారాలు లేకుండా ఆరోపణలపై విశ్లేషణచేయకుండా అరెస్టుచేయటం సరికాదని బాంబే హైకోర్టు డివిజన్ బెంచ్ 'మోహిత్ అండ్ శ్యామ్ చందక్' కేసులో ఆదేశించింది.జర్నలిస్టు అభిజిత్ అర్జున్ అరెస్టుపై వ్యాఖ్యానిస్తూ.అసలు ఈ అరెస్ట్ ఎందుకుపాల్పడవలసివచ్చిందో ఎంక్వయిరీ చేయాలని ముంబై పోలీస్ కమిషనర్కి ఆదేశాలు ఇచ్చింది ధర్మాసనం. డిప్యూటీ కమిషనర్ హోదా కలిగినఅధికారులతో విచారణజరిపించి ఎనిమిది వారాల్లోగా ధర్మాసనానికి నివేదించాలని ఆదేశించింది. ఇలా చెప్పుకుంటూపోతే చాలా కేసుల్నిఉదాహరించవచ్చు.ఇక్కడ గమనించాల్సిందేమిటంటే ప్రభుత్వాలు తమకున్న తాత్కాలికఅధికారాన్ని అడ్డంపెట్టుకొని తమకు నచ్చని వార్తల ప్రచురించేజర్నలిస్టులను, ప్రసారంచేసే జర్నలిస్టులనూ అరెస్టు చేయమని ఆదేశాలుఇవ్వడంతో పోలీసులు తప్పనిసరిగా వారి ఆదేశాలు పాటించవలసి వస్తోంది.అయితే ఈ అక్రమ అరెస్టులపట్ల కోర్టులు కఠినంగా వ్యవహరించడంతోభవిష్యత్తులో ఏ పోలీసులైతే అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారో వాళ్ళు న్యాయస్థానం ముందు కచ్చితంగా భారీమూల్యం చెల్లించుకోక తప్పదు.ఒక వ్యక్తి పరువు, ప్రతిష్ఠకు హానికలిగించే విధంగా మాట్లాడటం లేదా రాయడం పరువునష్టం కిందికివస్తుంది. భారతీయ శిక్షాస్మృతి, 1860లోని సెక్షన్ 499ప్రకారం ఇదినేరం. ఉద్దేశపూర్వకంగా ఒకరి ప్రతిష్ఠకు భంగంకలిగించడం,టెక్స్ట్ , ఇమేజ్, కార్టూన్లు, క్యారికేచర్ల ద్వారా వారినిద్వేషించడం లేదాఅవమానించడం చట్ట విరుద్ధం. దీని ఆసరాతో తమకు అనుకూలంగా వార్తలు లేకపోతే, పరువునష్టం దావా వేయడానికి తయారవుతారు.?వీళ్ళకు అర్థం కాని విషయం ఏమిటంటే.విమర్శ సదుద్దేశంతో చేసినా, విస్తృతప్రజాప్రయోజనాలకు సంబంధించినదైనా అది పరువునష్టం దావా కిందికి రాదు.మీడియాకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు బలంగాఉన్నాయి. వీటినిప్రజలుకానీ, ప్రభుత్వాలు కానీ హరించలేవని కోర్టుతీర్పులు అనేకం వున్నాయి.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు..



**–ఎస్సై ఆరోగ్యం...**

**జమ్మికుంట, నవంబర్ 07( మన వార్త ప్రతినిధి):** మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసులు నమోదు చేస్తామని ఎస్సై ఆరోగ్యం అన్నారు.గురువారం సాయంత్రం పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులతో ఎస్సి మాట్లాడారు.నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవుతారని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. మద్యం సేవించడం వల్ల మత్తులో వాహనాలను అతివేగంగా నడుపుతారని దీనితో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల కారణంగా ఇంటి పెద్దదిక్కు కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు.అందుకే తరచూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు.

# పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి



**–వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్..**

**శాయంపేట (మన వార్త నవంబర్ 07)** పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం శాయంపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు.ఉదయం శాయంపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు.ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు.అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి.ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని,ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గటుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు.చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్,పరకాల ఏసీపీ కిశోర్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ రావు, ఎస్. ఐ ప్రమోద్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

